క్లుప్తంగా

దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల కల్చరల్: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ ప్రాంతాల్లోని క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడల శాఖాధికారి అజ్మీర రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్, హకీంపేట, ఆదిలాబాద్‌లోని పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 16 నుంచి 19 వరకు ఎంపిక పరీక్షలు జరుగుతాయన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 16లోపు సంబంధిత మండల విద్యాధికారులను సంప్రదించాలన్నారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 23నుంచి 26 వరకు రాజీవ్‌నగర్ మినీ స్టేడియంలో జరుగుతాయని పేర్కొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట మోడల్ స్కూల్‌లో అవర్లీ బేసిస్(గంట ప్రాతిపదికన) పని చేయడానికి టీజీటీ, పీజీటీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. బోధనకు అర్హతకు పీజీ, బీఈడీ, టెట్‌తో పాటు సంబంధిత సబ్జెక్టు ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత గడువులోకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 12,13న దరఖాస్తులు స్వీకరిస్తామని, 16న ఉదయం 10.30 గంటల నుంచి డెమో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సకాలంలో పూర్తి చేయాలి



శంకుస్థాపన చేస్తున్న కనుకయ్య

బోయినపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య పేర్కొన్నారు. విలాసాగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేశాల వెంకటి, లక్కంపల్లి నాంపల్లి, రాజు, బంగ్ల రాజు, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

'ఆది'కి మంత్రి పదవి ఇవ్వాలి

వేములవాడ: మున్నూరుకాపు సామాజికవర్గం నుంచి వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని వేములవాడ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య కోరారు. స్థానిక సంఘం భవనంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్నూరుకాపు కులస్తులు అధికంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గుర్తించడంలేదన్నారు. నాయకులు సోమినేని మహేశ్, గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు నామాల రాజేశం, మత్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, కోశాధికారి రామతీర్థం వెంకటేష్, ఇప్పపుల వినోద్, నామాల శేఖర్, శ్రీధర్, తొగరి కరుణాకర్, చిలుక దేవరాజు, బింగి మహేష్ పాల్గొన్నారు.

రుద్రంగి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మున్నూరు కాపులకు సముచిత స్థానం ఉండేదని, ప్రజా ప్రభుత్వంలో మున్నూరుకాపులకు అన్యాయం జరుగుతుందన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఇల్లంతకుంట: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని పలుగ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వంట సామగ్రి, తరగతి గదులను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పలు గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, జి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

గంభీరావుపేట: మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వంట మనిషికి మధ్యాహ్న భోజన నిర్వహణపై అవగాహన కల్పించారు.

ముగిసిన వాలీబాల్ శిక్షణ



శిక్షణ పొందిన క్రీడాకారులు

బోయినపల్లి: విలాసాగర్ హైస్కూల్‌లో గత మే1న ప్రారంభించిన వాలీబాల్ శిక్షణ ముగిసిందని హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ బుధవారం తెలిపారు. సుమారు 50 మంది విద్యార్థులు వాలీబాల్ శిక్షణలో పాల్గొన్నారన్నారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

గుంతలరోడ్డుతో తిప్పలు

- గుంతలమయంగా సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రోడ్డు
- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు



పదిర వంతెనపై ప్రమాదకరంగా గుంతలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిలోని పదిర వంతెనపై గుంతలు ప్రమాదకరంగా మారాయి. ప్రయాణికుల రోజు గుంతలరోడ్డుపై ప్రమాదాలకు గురవుతున్నా ఆర్ అండ్‌బీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ రహదారిపై రోజూ వందలాది సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వాహనదారులు కొంచెం ఆదమరిస్తే ప్రమాదం జరగడం ఖాయం. గతంలో పలుసార్లు రోడ్డుపై గుంతలు పూడ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మళ్లీ గుంతలమయమైంది. గతంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతిచెందిన సంఘటనలున్నాయి. ఇలా నిత్యం ప్రమాదాలు జరుగుతూ.. పలువురు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకర గుంతలను వెంటనే పూడ్చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

తరచూ ప్రమాదాలు



పదిర వంతెనపై రోడ్డు గుంతలమయవడంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలవద్దకు రాగానే వాహనాలు బోల్తా పడుతున్నాయి. గుంతలు పూడ్చాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు.

– అజయ్, ఆటోడ్రైవర్, ఎల్లారెడ్డిపేట

మరమ్మతులు చేపట్టాలి



సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను పూడ్చాలి. గతంలో పలువురు మృతిచెందినా పట్టించుకోకపోవడం లేదు. రోజూ వందలాది సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

– భారతం శ్రీనివాస్, నారాయణపూర్

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి



ఎల్లారెడ్డిపేట : దుమాలలో దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ సుజాత



ఇల్లంతకుంట: అనంతారంలో..

ముస్తాబాద్: భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెర్లుమద్దిలో రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి భూముల సమస్యలపై పట్టించుకోలేదన్నారు. మొర్రాయిపల్లెలో తహసీల్దార్ సురేశ్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. నాయబ్ తహసీల్దార్ అపర్ణ, ఆర్‌ఐలు రఘు, సుమలత, నాయకులు కిషన్‌రావు, బాపురావు, అంజన్‌రావు, కృష్ణ, ఎల్లం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం, నర్సక్కపేటలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. నర్సక్కపేటలో 18 ఫిర్యాదులు స్వీకరించినట్లు తహసీల్దార్ ఎంఏ ఫారుక్ తెలిపారు. అనంతారంలో 35 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు.

తంగళ్లపల్లి: రామచంద్రాపూర్, నేరెళ్ల గ్రామాల్లో తహసీల్దార్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాల్లో కలిపి 42 దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మారుతిరెడ్డి కోరారు. మండలకేంద్రంలోని రైతువేదికలో శ్రీనివాసపురం గ్రామానికి చెందిన రైతుల నుంచి భూసమస్యలపై అర్జీలను స్వీకరించారు.

ఎల్లారెడ్డిపేట: దుమాల, రాచర్లతిమ్మాపూర్‌లో రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, తహసీల్దార్ సుజాత మాట్లాడారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేడు విచారణ

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో 750 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమిలో ఉన్న మల్లయ్య కుంటను రైస్‌మిల్ యజమానులు కబ్జా చేసి నిర్మాణం చేపట్టారని మల్లారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి గతేడాది 2024 సెప్టెంబర్ 23న రెవెన్యూ అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు. దీనిపై సాక్షిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అధికారులు కలెక్టర్ ఆదేశాలతో గతంలో విచారణ చేపట్టారు. ఏడాదిగా అధికారులకు మిల్లుకు సంబంధించిన పత్రాలతో పిటిషనర్లు, ప్రతివాదులు ఈనెల 12న హాజరుకావాలని 9న వారికి కలెక్టర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీచేశారు. ఏడాదిగా సాగిన ఈ విచారణ నేడు ఏం తేలునోనని మారుతి రైస్‌మిల్లు యజమానులతో పాటు పక్కనే ఉన్న కొందరు రైస్‌మిల్ యజమానులు ఆందోళన చెందుతున్నారు.

ఎంపీడీవోకు వినతి



కోనరావుపేట: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అన్ని గ్రామాల కార్యదర్శులు ఎంపీడీవో శంకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ, పంచా యతీ రోజువారీ నిర్వహణకు సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు. ఈనెల11 నుంచి గ్రామ పంచాయతీల్లో ఇకపై ఆర్థికపరమైన పనులు నిర్వహించలేమన్నారు. గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

కార్యవర్గాలు ఎన్నిక

బోయినపల్లి: మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు బుధవారం తెలిపారు. మండల అధ్యక్షుడిగా పండుగ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డవేని రాజు, ఉపాధ్యక్షులుగా బరిగే రమేశ్, బత్తిని శేఖర్, దండవేని రాజనర్సు, జంగిటి మధు. కార్యదర్శులుగా, తిప్పరవేని కనకరాజు, నెల్లి దేవయ్య, తునికి మల్లేశం, కోశాధికారిగా పిట్టల రమేశ్, కార్యవర్గ సభ్యులుగా జెట్టి ఐలయ్య, బొజ్జ రాజయ్య, దండు చంద్రయ్య, తిప్పరవేని సంపత్, యామ రాములు, దొంతరవేని సంపత్, బత్తిని రాజు, పిట్టల మల్లేశం, బీమారి మురళీ, రేగుల రమేశ్ ఎన్నికయ్యారు.

వీర్నపల్లి: గర్జనపల్లిలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దావ పోచయ్య, కోశాధికారిగా మల్యాల జ్యోతి బాపూలే, కార్యవర్గవర్గ సభ్యులుగా నలిమేటి రాములు, లింగంపల్లి శంకర్, సంకూరి ఆనందం, గజ్జెల భూమరాజు, భూమరాజు, నగరపు దేవయ్య, సలహాదారులుగా రంజిత్ కుమార్, నలిమేటి నాగరాజు, నగరపు శోభ, మక్కపెల్లి లత, గుంటుకు నరేందర్, జుట్టు సురేశ్ ఎన్నికయ్యారు.

ఇల్లంతకుంట: మండల సీపీఐ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మంద సుదర్శన్, గొల్లపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, ఆదిత్య, చందూగౌడ్, రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడులు




ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న శాస్త్రవేత్త రజియా సుల్తానా

ముస్తాబాద్: రైతులు పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సతీశ్ అన్నారు. మండలంలోని మొర్రాయిపల్లెలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంనిర్వహించారు. అధునాత వ్యవసాయ పద్ధతులు పాటించాలని కోరారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. వ్యవసాయాధికారి దుర్గరాజు, ఉద్యానవన అధికారి లోకేశ్, ఏఎంసీ డైరెక్టర్ కొంరయ్య, ఏఈవోలు రేవతి, నరేశ్, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పచ్చిరొట్ట, వర్మీ కంపోస్టు, ఎరువులు వాడుతూ.. రైతులు అధిక దిగుబడులు సాధించాలని జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ రజియా సుల్తానా, శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాచర్లగొల్లపల్లిలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. పంటలకు మోతాదులోనే యూరియా వేయాలన్నారు. అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయాధికారి రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ మర్రి నారాయణరెడ్డి, ఏఈవోలు అనూష, శ్రీశైలం, ముకుంద్‌కుమార్, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.


ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి, రేపాక గ్రామాల రైతు వేదికల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేందర్, చిరంజీవి, నామ్ హైదరాబాద్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఎం సురేశ్ రెడ్డి, ఏఈవోలు గంగ, అభిషేక్, రవళి, లలిత, అర్చన, గాలిపెల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ముస్తాబాద్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు యెల్ల బాల్‌రెడ్డి, ఈవో రమేశ్ అన్నారు. ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై పనులు మొదలుపెట్టని లబ్ధిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలో 94 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికీ 61 మంది మాత్రమే పనులు ప్రారంభించారన్నారు. పూర్తిగా పేదలైన వారికి ఐకేపీ ద్వారా రూ.లక్ష రుణం ఇప్పిస్తామన్నారు. ఏఈ మనీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● అక్రమ కేసులు ఎత్తివేయాలి



కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డిమాండ్ చేశారు. ఎ అప్పటి మంత్రి కేటీఆర్ పర్యటనల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయగా, బుధవారం వారు సిరిసిల్ల కోర్టుకు హాజరయ్యారు. కోర్టుకు హాజరైన వారిలో నాయకులు బుచ్చాగౌడ్, నాగరాజు, దండు శ్రీనివాస్, కొత్తపల్లి దేవయ్య తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

● యువత సన్మార్గంలో నడవాలి

ముస్తాబాద్: యువత సన్మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పూలే గ్రంథాలయ చైర్మన్, ఉపాధ్యాయుడు మార్వాడి గంగరాజు అన్నారు. పూలే గ్రంథాలయం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో బుధవారం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీడైరెక్టర్ రాజు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

● దుష్ప్రచారం నమ్మొద్దు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని నేతాజీ డిగ్రీ కళాశాలపై గిట్టని వారి దుష్ప్రచారం నమ్మొద్దని కళాశాల చైర్మన్ పృథ్వీధర్‌రావు, ప్రిన్సిపాల్ రేశం శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు. తమ కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

● కేసీఆర్‌పై విమర్శలు చేస్తే సహించం

తంగళ్లపల్లి: మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు కేసీఆర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● బీఆర్‌కే భవన్‌కు తరలిన నాయకులు

ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో కాళేశ్వరం బరాజ్‌ల నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించనున్న సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలిపేందుకు మండలం నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, నాయకులు అందే సుభాష్, కొండ రమేశ్, కార్యకర్తలున్నారు.

ఇల్లంతకుంట: మండల బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌కే భవన్‌కు తరలివెళ్లారు. జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, కేవీఎస్ రెడ్డి, గొడిసెల జితేందర్ గౌడ్, తదితరులున్నారు



ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది ఆరోగ్య ఉపకేంద్రంలో వాటర్ ట్యాంక్ వృథాగా పడివుంది. రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఉపకేంద్రంలో వాటర్ ట్యాంక్ బిగించకుండా, కేంద్రం ముందు ఇలా పెట్టి ఉంచారు. దీంతో ట్యాంక్ పగిలిపోయి పనికిరాకుండా పోయింది. కేంద్రం ఆవరణ అపరిశుభ్రంగా ఉంది. మరమ్మతులు చేసి ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురావాలని, కేంద్రంలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సుకన్య, పంచాయతీ కార్యదర్శి, సెల్ : 7032332798

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి



సిరిసిల్ల అర్బన్ : బీవైనగర్‌లో అంగన్‌వాడీ బడిబాట నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



గంభీరావుపేట: వర్క్ బుక్‌లతో అంగన్‌వాడీ టీచర్లు



చందుర్తి : బండపల్లిలో ..

ముస్తాబాద్: చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరవింద అన్నారు. ముస్తాబాద్‌లో అంగన్‌వాడీలపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల కోసం అంగన్‌వాడీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఆవునూర్, గూడెం, నామాపూర్‌లో ర్యాలీ తీశారు. ఎంఈవో నిమ్మ రాజిరెడ్డి, హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి, టీచర్లు అనురాధ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని బద్దం ఎల్లారెడ్డినగర్ (బీవైనగర్)లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాటలో భాగంగా చిన్నారులు, కిశోర బాలికలు, తల్లులతో కలిసి ర్యాలీ తీశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు అరుణ, వింధ్యారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లో ×అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట౯ ర్యాలీలు తీశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి మాట్లాడారు. ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కనగర్తి అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి, ఇంటింటా చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. సూపర్‌వైజర్ కనుకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు మధుర, శోభ ఆశా కార్యకర్తలు, వీవో, గర్భిణులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: దేశాయిపల్లె, తంగళ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగన్‌వాడీ బాట నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుస్మిత మాట్లాడుతూ అంగన్వాడీల్లో చిన్నారులను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

చందుర్తి : మండలంలోని బండపల్లి, మల్యాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో అమ్మ మాట...అంగన్‌వాడి బాట నిర్వహించారు. మూడేళ్ల పైబడి నుంచి 5 ఏళ్లలోపు పిల్లలనుఅంగన్‌వాడీలో చేర్పాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు న్యాత పద్మ, బుర్ర రేణుక, గసికంటి రేణుక, జ్యోతి, మంజుల, సంధ్య, అనిత, తల్లుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట నిర్వహించారు. పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ర్యాలీ తీశారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ శివారులోని పెద్దూరు డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీలోని వారంతా పోచమ్మ తల్లికి బోనాలు తీసి డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి మొక్కులు చెల్లించారు. వేడుకల్లో పెద్దూరు డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీ కమిటీ ప్రతినిధులు రచ్చ రాహుల్, ఉపేందర్, సబ్బని మోహన్, అశోక్, సురేశ్ నాయక్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

ఎల్లారెడ్డిపేట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం అన్నారు. మండలంలంని రాచర్లతిమ్మాపూర్‌లో నిర్మాణంలో ఉన్న పనులను బుధవారం ఆమె పరిశీలించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు ఎస్‌కే గౌస్, మెండే శ్రీనివాస్, జజ్జరి దేవేందర్, రవీందర్, నమిలికొండ ప్రవీణ్, భూక్య రమేశ్, తదితరులున్నారు.

● టిప్పర్ బోల్తా

రుద్రంగి: టిప్పర్ అదుపుతప్పి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మానాల నుంచి రుద్రంగికి వెళ్తున్న టిప్పర్ ఘాట్ రోడ్డు హనుమాన్ విగ్రహం, ఆలయం సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు.